


# సింహాసనం

కేతు విశ్వనాథరెడ్డి





ఏడేళ్లుగా ప్రతిరోజూ అధికార చక్రాన్ని తిప్పిన తన ఆఫీసు గదే. భారతదేశంలోనే పేరుమోసిన తమ పారిశ్రామిక సంస్థ, రకరకాల వస్తూత్పత్తి వ్యూహంలో భాగంగా, హైదరాబాదు కేంద్రమైన రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన కెమికల్ ప్లాంటులో మేనేజర్ పర్సనెల్‌గా అపాయింట్ అయిన క్షణంనుంచి, తనకు-తనకోసమే- అలాట్ చేయించుకున్న గదే, తన బంధుశిష్యుడు ప్రసాదరావు మంత్రాలోచనలో పూజలూ గీజలూ చేసి చేరుకున్న గదే. ఆగదే-తన గదే- జిం.యం. అయ్యాకకూడా వదలని గదే- ఈరోజు మాత్రం రామారావుకు మరింత విశిష్టంగా, పరమాద్భుతంగా, దివ్యంగా కన్పించసాగింది.

పట్టాభిషేకానికి ముందు యువరాజును సిద్ధంచేసే మేకప్ రూంలా, రామారావుకు తన గది కన్పిస్తోంది. తన గదిలోని తన ఎగ్జిక్యూటివ్ టేబుల్, ఎర్ర రంగు పచ్చరంగు ఫోన్లు రెండు, మరోరంగు ఇంటర్‌కాం ఇన్‌స్ట్రుమెంట్, బీరువా, ఫైల్ రాక్స్ వంటి వస్తువుల స్థానౌచిత్యమూ, దిశదశా విశేషాలూ రామారావుకు ఉత్తేజకరంగా ఉన్నాయి. కుడిగోడకు 'అమర్చిన' 'శక్తి' ఆబ్‌స్ట్రాక్ట్ ఆయిల్ పెయింటింగ్, ఎడమ గోడకు అమర్చిన ప్లాంట్ వాటర్ కలర్ నమూన, వెనకగోడకు అమర్చిన తమ 'గాడ్ ఫాదర్ పారిశ్రామికవేత్త' ఫోటో, ముందు గోడకు అమర్చిన ఒక 'దైవజ్ఞుని' చిత్రం చైతన్య స్ఫోరకంగా ఉన్నాయి. గదీ, గదిలోని అన్ని అన్నీ పరమపదసోపాన పటంలోని నిచ్చెన్లలాగా మాత్రమే రామారావుకు కన్పిస్తున్నాయి. రామారావులో స్పష్టా స్పష్ట భావోద్రేకాలు కలుగుతున్నాయి; పెరుగుతున్నాయి; విరుగుతున్నాయి; పెరుగుతున్నాయి. కుతూహలం పరంపరగా సాగసాగింది- కమ్మెచ్చులోని అతి సన్నటి రంధ్రం నుంచి తీసిన బంగారు తీగెలాగా రామారావు ఉక్కిరి బిక్కిరయి పోయాడు.

సరిగ్గా అరగంట క్రితం.........

మాంచెస్టర్‌లోని రామాడా రినైజెన్స్ హోటల్ *061835 2555* నుంచి తమ ప్లాంట్ వైస్ ప్రెశిడెంట్ ఫోను వచ్చింది, రామారావుకు. తన ఆరోగ్యం కొంత దెబ్బ తిన్నదనీ, మాంచెస్టరులోని మిత్రుల సహాయంతో లండన్ వెళుతున్నాననీ, అక్కడ ఏదో ఒక మంచి హాస్పిటల్‌లో చేరబోతున్నాననీ, మెడికల్ అడ్వైజును బట్టి అవసరమైన ఏర్పాట్లను చేసుకోబోతున్నాననీ, బొంబాయిలోని ఎం.డి. కి విషయం చెప్పాననీ, ప్లాంట్ ఇన్‌చార్జిగా అన్నీ జాగ్రత్తగా చూసుకోమని వైస్ ప్రెశిడెంట్ ఫోనులో సందేశించాడు. వైస్ ప్రెశిడెంట్ మాట్లాడుతున్నప్పుడు రామారావుకు ఆయన గొంతులో నీరసం ధ్వనించింది; భయం విన్పించింది.

సరిగ్గా అప్పటి నుంచే.....

రామారావు ఆత్మలోకం మారిపోయింది. 'వైస్ ప్రెశిడెంట్ ఇక రాడు...... రాలేడు...... అక్కడే.... అంతే.... వచ్చినా లాభం లేదు.... కంపెనీ తప్పక పదవి నుంచి

విరమింప చేస్తుంది. తప్పదు... తప్పదు. అనుకున్నాడు రామారావు. రామారావులో ఆందోళన....... ఆనందం..... సంకోచం.... కూడికలు, తీసివేతలు, కూడికలు.....

అసంకల్పితంగా రామారావు ఇంటర్‌కాం నంబర్లు నొక్కి, ప్రసాదారావుకు విషయం చెప్పాడు. ప్రసాదరావు తన ఆనందాన్ని ప్రకటించాడు:

"అయితే, జబ్బు మళ్లీ తిరగబడిందన్న మాట! ఎందుకు తిరగబడదు? బి.పి. ఉంది. షుగరుంది. కీళ్ల నెప్పులున్నాయి. సకల రోగాలున్నాయి. యావ మాత్రం తక్కువ లేదు, ముండా కొడుక్కి. స్కాచిలో ఈది ఉంటాడు. బీఫో పాడో పీకల్దాకా ప్రతిపూట మెక్కి మెక్కి ఉంటాడు. ఇక ఆ పిచ్చి ఉండనే ఉందే. సెక్స్‌షాప్స్ తప్పకుండా వెళ్లి ఉంటాడు, పికెడెల్లీ ఏరియాలో ముందు లండన్లోనేగా ఉంది మూడురోజుల్లో ఎయిడ్స్ తగులుకొని ఉంటుంది, గ్యారంటీగా. అక్కడే ఏ సిమెటరీలోనే పాతేస్తారు; కాకపోతే ఇండియాకు పాక్ చేసి విమానంలో పంపుతారు. మరొక సంగతి. ... శాస్త్రితో కూడా ఇప్పుడే మాట్లాడినట్లు తెలిసింది. ఇందాకా శాస్త్రే చెప్పాడు. ఏమైందో కానీ, సీనియారిటీని గురించి మాట్లాడాడు శాస్త్రీ, గవర్నమెంటనుకున్నాడో ఏమో. మా బాబాయి చెప్పేవాడులే, వాళ్ల ఆర్.ఎం.ఎస్ లో ఏ ఉద్యోగి అయినా చచ్చినట్లు కబురందితే, వెంటనే సీనియారిటీ లిస్టు ముందు వేసుకొని ఎవరెవరి పేరు ఎంత పైకి వస్తుందో చూసుకునేవాళ్లట!..... హ......హ.......హ......."

"మన వైస్ ప్రెసిడెంట్ ఇంకా చావలేదు కదా!" రామారావు అప్రయత్నమైన దిగులుతో అన్నాడు.

"హ....హ......హ....."

ప్రసాదరావు నవ్వుదెబ్బకు రామారావు రిసీవరు కాస్త చెవులకు దూరంగా ఉంచుకోక తప్పలేదు. నవ్వు ముగుస్తుందన్న సంకేతాల్ని గ్రహించాక, రామారావు రిసీవరును చెవికి దగ్గరగా పెట్టుకున్నాడు.

ప్రసాదరావు మంత్రోపదేశం సాగింది:

"నీకేం భయంలేదు. ముగ్గురు జి.యం.లలో ఇద్దరం మన వాళ్లమున్నాం. మేనేజర్లలో మరొక ముగ్గురు మన వాళ్లున్నారు. కింద ఉండే మన సంఖ్య సరేసరి. నువ్వు ఆ సీటులోకి రావాలనే మన వాళ్లందరి నిర్ణయం. సాయంత్రం క్లబ్బులో కలుద్దాం. హాట్ వైన్.... మరచిపోవద్దు...."

తన ఎయిర్ కండిషన్డ్ గదిలో సైతం, రామారావుకు చెమటలు పట్టాయి. మనసు మనసులోలేదు. ఏం చెయ్యాలో వెంటవెంటనే తోచటంలేదు. దేవశర్మను వెంటనే కలుసుకోవలసిందని డ్రైవరుతో చెప్పి, దిల్‌షుక్‌నగర్‌కు కంపెనీ కారును రామారావు పంపారు.

దేవశర్మ వచ్చీరాగానే, రామారావు తమ వైస్ ప్రెశిడెంట్ అనారోగ్య విషయం ప్రస్తావించాడు. అదవుతూనే, దేవశర్మ ముఖంలోకి చూస్తూ కూర్చున్నాడు. దేవశర్మ జరీకండువా సర్దుకుని, జర్దాపాన్ నములుతూ, అతి నింపాదిగా తన 'హరేరాం చేతిసంచి' నుంచి ఒక కవరు తీసి, ఆకవరు తెరిచి రామారావు జాతకం తీసి చూపిస్తూ అన్నాడు.

మరుసటి రోజు.... ఆ మరుసటి రోజు... ఆ తర్వాత నాల్గురోజులు... ఫాక్స్‌ల మీద ఫాక్సులు. ఫోన్ల మీద ఫోన్లు--రామారావు ప్రపంచం, అంతే. రోజురోజుకూ రామారావులో టెన్షన్ పెరిగిపోసాగింది.

"తమ జాతకం ప్రకారం తమ గ్రహబలం ఏ దిశలో ఉందో మొన్న విన్నవించుకున్నాను. నెలరోజుల్లోగా తమకు అత్యున్నత సుఖ స్థానం లభించి తీరాలి. ఈ గది వాస్తు బలం భేషుగ్గా ఉన్న విషయం మ పినమామగారు ఉదయమే తమ ప్రస్తావన వచ్చినప్పుడు చెప్పారు. వాస్తు విషయాంలో తమ అనుభవం మా బోంట్లు గౌరవిస్తున్నారు."

రామారావు తన గదిని తృప్తిగా, ముద్దుగా పరికిస్తూ అన్నాడు:

"మీరు మరోలా భావించవద్దు. ఏదో ఆరాటం పట్టలేక మిమ్మల్ని పిలువనంపాను. సిటీలో మీరెంత బిజీనో నాకు తెలియంది కాదు"

దేవశర్మ వినయవాక్యంతో అందుకున్నాడు:

"తమరి మూలంగానే జంటనగరాల్లో బిజీ అయ్యాను. పెద్దల ప్రాపకం తమ మూలంగానే లభించింది. తమకెంతో ఋణపడి ఉన్నా..... కీడెంచటం కాదు కానీ తమరి వైన్ ప్రెశిడెంట్ విషయం.... చెప్పలేము..."

'ఏ దివ్యశక్తో చక్రం అడ్డువేస్తే తప్ప' అని తన మనసులో అనుకున్న మాటల్ని రామారావుతో, దేవశర్మ చెప్పలేదు.

దేవశర్మ గమనించేట్లు, కుర్చీకి తగిలించిన కోటుతీసి, అందులోంచీ డబ్బుతీసి, అయిదు వందలా పదహార్లు లెఖ్ఖపెట్టి, కవరులో ఉంచి దేవశర్మ చేతికి రామారావు అందించాడు.

"తమ అభిమానం దొడ్డది. తమ మామగారి ఇండస్ట్రీ శంఖుస్థాపనకు ముహూర్తం పెట్టాను.... దివ్యమైన ముహూర్తం," దేవశర్మ నమస్కరించి రామారావు దగ్గర సెలవు తీసుకున్నాడు.

దేవశర్మ మాటల్తో రామారావు ఆలోచనలు ఆశల చివరి అంచుల దాకా వెళ్లాయి. ఇప్పుడు వైస్ ప్రెశిడెంట్... తర్వాత 'ఏకంగా ఈ ప్లాంటును వేరుచేసి ఎం.డీ.... మామగారి ఇండస్ట్రీకి ఇక్కడి నుంచే చేదోడు వాదోడు...... ఆ క్షణంలో రామారావుకు వైస్ ప్రెశిడెంట్ మీద జాలిలాంటిదేదో కలక్కపోలేదు. తన ఇంగ్లీషు ప్రతిభనంతా ఉపయోగించి ఉత్తరం డిక్టేట్ చేసి, ఫెయిర్ అయ్యాక సరిచూసి, ఫెయిర్ టైప్ చేయించి, సంతకం చేసి, వైస్ ప్రెశిడెంట్‌కు ఫాక్స్ చేయమని సెక్రటరికీ పురమాయించాడు.

ఫాక్స్ తెలుగు సారాంశం:

ప్లాంట్‌లోని అందరం వైస్ ప్రెశిడెంట్ ఆరోగ్యంపట్ల భాషలోవ్యక్తీకరించలేనంతగా, అలవికాని ఆందోళనాభరితులమయ్యాం. వైస్ ప్రెశిడెంట్ త్వరలో కోలుకొని, హైదరాబాదుకు ఏ క్షణాలలోనైనా తిరిగి రావాలని ఎదురు తెన్నులు చూస్తున్నాం వారి ఆరోగ్యం నిమిత్తం పూజలు నిర్వహిస్తున్నాం. వ్యక్తిగతంగా తానూ, తన కుటుంబ సభ్యులూ వైస్ ప్రెశిడెంట్ పునరారోగ్యం కోసం ప్రార్థనలు ఏర్పాటు చేయిస్తున్నాం; వారి పునరాగమనం కోసం నిరీక్షిస్తున్నాం. మరింత చైతన్యంతో లండన్ నుంచి వైస్ ప్రెశిడెంట్ వారంలోగానే తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాం.

ఫాక్స్ పంపాక, ఆరకంగా ఎందుకు పంపానా అని రామారావు గింజుకున్నాడు తన గ్రహబలం , సంఖ్యాశాస్త్రబలం, హస్తసాముద్రిక బలం, వాస్తుబలం ముప్పయిలక్షలు పెట్టి బంజారాహిల్స్‌లో కట్టించి ఈ మధ్యనే చేరుకున్న సొంత ఇంటి వాస్తుబలముతో సహా-- ఒకవైపు ధైర్యాన్నిస్తున్నాయి.

మరొకవైపు వైస్ప్రెశిడెంట్ 'బల' మేపాటిదో అనే సందేహం పట్టి పీకుతోంది.

రామారావు ఆరోజు పనిమీద ధ్యాస పోయింది. రోజంతా రెండు మూడు గంటలకు ఒక పర్యాయం వైస్ ప్రెశిడెంట్ ఆరోగ్యం గురించి రామారావు వాకబు చేస్తూ కూర్చున్నాడు. స్వార్థం కలవరపెట్టింది, ఆశ తరిమింది.

ఆ రాత్రి జూబిలీహిల్స్ క్లబ్బులో రామారావు తన వాళ్లను కలిశాడు. వాళ్లెంతో ఉత్సాహాన్ని నూరిపోశారు. మరొక సామ్రాజ్యం తమ అధీనములోకి పూర్తిగా రాబోతున్నట్లు నమ్మబలికారు. రంగు రంగుల ప్రపంచం తమ ముందుందని మాటల్లో అనుకున్నారు. రామారావు మాత్రం విశ్వాస అవిశ్వాసాలమధ్య ఊగిసలాడుతూ నలిగిపోయాడు. అతి చల్లటి బీరు కడుపులో పడ్డా, ఏదో వేడి పుట్టినట్లే రామారావుకు అన్పించింది.

మరుసటిరోజు..... ఆ మరుసటి రోజు....ఆతర్వాత నాల్గురోజులు.... ఫాక్స్‌ల మీద ఫాక్సులు ఫోన్లమీద ఫోన్లు - రామారావు ప్రపంచం, అంతే. రోజు రోజూకూ రామారావులో టెన్షన్ పెరిగిపోసాగింది.

మధ్యనో తీసుకునే రామారావుకు, సిగరెట్టు పొగ కూడా సహించని రామారావుకు ఈ తిమ్మిరేమిటో అర్థంకాలేదు; చేతివేళ్లు వణక సాగాయి.

ఋషులు నిగ్రహశక్తి కోల్పోయిన ప్పుడు శపిస్తారని అంటారు.

రామారావుకు ఎవర్ని శపించాలో అర్థంకాలేదు. ఒక్కసారి దివ్యశక్తులన్నీ కోల్పోయి, వ్యాధిగ్రస్తుడైన మునిపుంగవుడిలగా రామారావు మారిపోయాడు.

వైస్ ప్రెశిడెంట్‌ను విమానాశ్రయంలో రామారావు స్వాగతించలేకపోయాడు. అప్పుడు రామారావు ఒక ప్రైవేట్ నర్సింగ్‌హోంలోని చివరి అంతస్థులో, ఎయిర్‌కండిషన్డ్ రూంలో ఉన్నాడు. విమానాశ్రయం నుంచి నేరుగా వైస్ ప్రెశిడెంట్ నర్సింగ్‌హోం వచ్చాడు. శాస్త్రిని, మరొకరిద్దర్నీ వెంటబెట్టుకొని, రామారావు గదిలోకి వైస్ ప్రెశిడెంట్ 'బొకె'తోనూ, శాస్త్రి పళ్ల బుట్టతోనూ ప్రవేశించినప్పుడు, రామారావు దిగులుగా పైకప్పుకేసి చూస్తున్నాడు. వైస్ ప్రెశిడెంట్ 'బొకె' ను రామారావుకు అందించినప్పుడు, ఆయన్ని రామారావు చూశాడు. బ్రిటన్ నుంచి తెచ్చుకున్న కొత్తసూటులో, కొత్త

ఇంగ్లీషు యాసలో అన్నాడు:

"మీ కోసం ఈ చిన్న సూవనియర్ మీకిష్టమైంది. 'బియాండ్‌సైన్స్' మొన్ననే లండన్లో రిలీజయింది. మీ కిలాంటి పుస్తకాలిష్టమని ప్రత్యేకంగా తెచ్చాను. మిమ్మల్ని చూస్తున్న డాక్టరుతో మాట్లాడను. బాగా విశ్రాంతి తీసుకోండి. నేను ఫారిన్లో ఉన్నప్పుడు నా బాధ్యతల్ని కూడా చూశారు. వర్రీ అయి ఉంటారు ప్లాంట్ విషయం మరిప్పుడు ఏదీ పట్టించుకోవద్దు. నెనెలాగ్గూ ఆశోకుడి ఉక్కుస్తంభంలాగా తిరిగి వచ్చాను కదా. దీనికి తోడు మీ పని తాత్కాలికంగా శాస్త్రికి అప్ప చెబుదాం. ప్రసాదరావుకు ఇప్పటికే చేతినిండా పని ఉంది....."

వైస్ ప్రెశిడెంట్, శాస్త్రి వెళ్లిపోయాక, 'బియాండ్‌సైన్స్' పుస్తకాన్ని రామారావు చేతుల్లోకి తీసుకున్నాడు. పుస్తకం కవరు పేజీమీద మెదడు అమూర్తచిత్రం రామారావును దిగ్భ్రమ గొలిపింది. వేళ్లు వణికాయి. వణుకుతున్న వేళ్ల మధ్యనుంచి అప్పుడే రౌండ్స్ కొచ్చిన స్పెషలిస్టు పుస్తకాన్ని తీసి పక్కన ఉంచి అన్నాడు:

"కనీసం ఆరువారాలు మీకు పూర్తి విశ్రాంతి అవసరం. ఇలాంటి బరువైన పుస్త

ఋషులు నిగ్రహశక్తి కోల్పోయినప్పుడు శపిస్తారని అంటారు. రామారావుకు ఎవర్ని శపించాలో అర్థంకాలేదు. ఒక్కసారి దివ్యశక్తులన్నీ కోల్పోయి, వ్యాధిగ్రస్తుడైన మునిపుంగవుడిలాగా రామారావు మారిపోయాడు.

వైస్ ప్రెశిడెంట్ రెండురోజుల్లో తిరిగి వస్తున్నాడని ముందుగా శాస్త్రి వార్తను చేరవేశాడు. రామారావు దిమ్మెరపోయాడు. తనకు ముందే ఆ విషయం వైస్ ప్రెశిడెంట్ ఫోను చేశాడని రామారావు బొంకాడు. ఆరోగ్యంతో తిరిగివస్తున్నాడో, లాభంలేని స్థితిలో వస్తున్నాడో తెలియని పరిస్థితి రామారావుకు కలిగింది. శాస్త్రిని ఆ విషయం అడిగితే కొంపలంటుకుంటాయి. ఇప్పటికే తమ కుట్రమీద వదంతులున్నాయి. తమ వదంతులు వ్యాప్తిలో ఉండనే ఉన్నాయి. రామారావుకు దిక్కుతోచక ప్రసాదరావుతో మాట్లాడాడు. లండన్లోని తమ కంపెనీ ఏజెంట్‌తో మాట్లాడాడు. నేరుగా వైస్ ప్రెశిడెంట్‌తో మాట్లాడటానికి సకల ప్రయత్నాలూ చేశాడు. ఊహించుకున్న పద్ధతిలో, కావలసిన సమాధానాలు లభించలేదు రామారావు ఢీలా పడిపోయాడు.

రామారావుకు తల కుడి ఎడమల తిమ్మిరి మొదలయింది. ఏ ఒకటి రెండు గ్లాసులు బీరు మాత్రమే, ఏ వారానికో ఒక్కసారి తమ సంఘం మధ్యనో, అవసరం ఉన్నవాళ్ల

టైలో వెలిగిపోతున్నాడు. వైస్ ప్రెస్‌డెంట్ గ్రీటింగ్స్ చెప్పి, కోటు జేబులోంచీ ఒక పుస్తంకం తీసి రామారావు చేతికిస్తూ బైబిల్

కాల్ని మీరు దయచేసి చదవకండి. మనసుకు ఉల్లాసం కలిగించే మంచి మంచి పిల్లల కథలు చదవండి..." ●

